# ఇన్ స్పెక్షన్ +

రచన:
శ్రీ ఎన్. వి. మూర్తి.

చంద్రశేఖరం రిక్షానుండి దిగి, రిక్షావాడికి డబ్బులిచ్చి దబదబా తలుపులు బాద సాగాడు.

లోపల పనులు చేసుకుంటున్న నీలవేణికి ఎవరో వచ్చారు! అని విసుక్కొని, లేచి తలుపులు తీసింది. ఆమె ఆశ్చర్యపోయింది. తన భర్త చంద్రశేఖరం!!! ఉద్యోగంలో చేరి నాలుగు నెలలయినా ఇలా ఆయన ఎప్పుడూ ఆఫీసు టైం మధ్యలో వచ్చేవాడు కాదు!! ఇవాళెందుకంత తొందరగా వచ్చారు? చెప్మా! అని ఆలోచిస్తూ నిలబడ్డది.

'ఆ. దేవిగారివాళ నన్నింత ఎగాదిగా చూస్తున్నారే ఏమిటీ విషయం? నేనేం మారిపోలేదు కద!!' అని తనవైపు తానొకసారి చూసుకుంటూ నవ్వుతూ అన్నాడు. అసలే ఎరుపుగా వున్న నీలవేణి సిగ్గుతో ఆమె చెక్కిళ్ళు మరింత ఎఱ్ఱగా మారాయి.

చంద్రశేఖరం లోపలికి వచ్చి తలుపులు వేసి నీలవేణిని అమాంతంగా చేతులలోనికి తీసుకొని లోపలకు వచ్చాడు.

తన కర్తవ్యం జ్ఞాపకం రాగానే ఆమెను దించి కుర్చీలో, డ్రెస్సు విప్పకుండానే తలను చేత్తో పట్టుకొని కూలబడి పోయాడు. ఇతని ధోరణిని గమనించి నీలవేణి విస్తుపోయింది. అతడెందుకో భయపడ్తున్నట్లు, దిగులు పడుతున్నట్లు గ్రహించింది. నీలవేణి గాభరా పడ్డది. పెళ్ళయి సంవత్సరమైనా కాపురానికి వచ్చి నాలుగునెలల్లో ఆయన ఇలా ఎప్పుడూ ఉండలేదు. ఏమిటి కారణం? ఏమో? తనకెలా తెలుస్తుంది!! విషయాన్ని కనుక్కుందామని 'ఏవండీ!' అని పిలిచింది.

చంద్రశేఖరం నీలవేణివైపు చూచాడు.

'ఏవిటి విషయాలు?' అని మెల్లగా ఆ విషయాన్ని ఆరాతీయాలని ప్రయత్నించింది.

'ఏవిటా?...నీకేం!...నీ వింట్లో నేను ఆఫీసులో...కాని నేనిప్పుడు లేను కానిఇంట్లో'... అనిచిరాగ్గా వేళాకోళమాడ్తున్నట్లు అన్నాడు.

'అబ్బబ్బ! మీ కెప్పుడూ వేళాకోళమే! పోనీండి నే వెళతా' అంటూ చిరుకోపంతో వెళ్ళినట్లు నటించసాగింది.

'హయ్యయ్యో!! కోపమే?...శిక్షకు అర్హుణ్ణి' అని నవ్వుతూ వంగాడు.

'అబ్బబ్బ! అసలు...ఇవాళ ఆఫీసుకు సెలవా?' అని ప్రశ్నించింది.

'లేదే!' అని బాధగా అన్నాడు.

'తిరిగి అతనే' నిజంగా నీలవేణీ! నేనివాళనించి ఉద్యోగంలో ఉంటానో లేదో ఆ భగవంతుడికే తెలియాలి!' అని బాధగా అన్నాడు.

అసలే కంగారుగా ఉన్న పద్ధెనిమిదేళ్ళ నీలవేణి మరింత కంగారుగా, భయంగా 'అసలేమయిందండీ? ఎందుకింత కంగారుగా ఉన్నారు...' ఇక మాట్లాడలేకపోయింది భయంతో.

చంద్రశేఖరం ఆమెవైపుకు తిరిగి ఒక్కక్షణం చూశాడు.

'ఏమయిందేవిటిఁ నా ఖర్మ! ఇదంతా నా అశ్రద్ధ ఫలితం!!'

'...'ఆమె కంగారుగా ఏమీ మాట్లాడలేదు.

'ఆఫీసులోని గుమాస్తాలందరు పనిదొంగ. కాస్త ఈ పని చెయ్యరా అంటే నాముందర ఎంతో సద్భావమున్నట్లుగా నటించి తన సీట్లోకి పోయాక ఫైల్సు గిరవాటేసి ఏ కాం

టిన్ లోనో, ఏ హోటల్లోనో పోతారు. ఇంకేమన్నా అంటే నాకు ఈ పని ఉంది, ఆ పని ఉంది, అని తప్పుకుంటారు. ఫైల్సన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇదంతా నా అశ్రద్ధ ఫలితము!!' అని నెత్తి బాదుకొని—

'అదీగాక ఎవడో మహాత్ముడు ఇన్‌స్పెక్షన్‌కు వస్తున్నాట్ట!...నా ఖర్మ!!...అశ్రద్ధ ఫలితం!!!...' అని ముగించాడు.

నీలవేణి కదంతా ఏమిటో తెలియలేదు. కాని ఆమె ముఖంలో కూడ, కంగారు, భయం కలుగసాగాయి. కాని కొంచెం తమాయించుకొని 'ఉండండి! కొద్దిసేపట్లో కాఫీ తీసుకొస్తాను!!' అని వెళ్ళిపోయింది.

చంద్రశేఖరం 'అబ్బబ్బ!! ఇప్పుడే కాఫీ త్రాగి వస్తున్నాను. ఇంకా ఇప్పుడే ఎందుకు?' అని అందామనుకున్నాడు. కాని ఆమెఅప్పుడే లోపలికి వెళ్ళింది.

ఏవిటి తన కర్తవ్యం? ఇది తనకు అగ్ని పరీక్షవలె అయింది. నిజంగా తన కివాళ నించి ఉద్యోగం వుంటుందో లేదో? చెప్పలేము! ఇప్పుడు నిరుద్యోగు లెందరు లేరు? వారివలె తనుకూడ జీవనం గడపాల్సి వుంటుందేమో? కొంతకాలం తానుకూడ నిరుద్యోగియే! కాని నీలవేణి ఎలా లభించిందో అలానే ఈ నౌకరీ కూడ లభించింది. పెళ్ళికాగానే తను మామయ్యని ఈ కాస్త ఉద్యోగం ఎక్కడైన చూపిస్తే ఇదే పదివేలన్నాడు. సులభంగానే మామగారు తనకు మంచి ఉద్యోగమే ఇప్పించారు!! మరి తనకు ఇదే పదివేలైంది. కాని నేడు...చాల పెద్ద కష్టమే వచ్చింది. ఎలా?

నీలవేణి కాఫీకప్పు తీసుకొచ్చి బల్లమీద పెట్టిన చప్పుడుతో ఆలోచనల్లో నిమగ్నమై ఉన్న చంద్రశేఖరం తలపైకెత్తి చూశాడు.

నీలవేణి చూస్తూ నిలబడ్డది.

మౌనంగా కాఫీ కప్పు ఖాళీ చేసి బల్లపై వుంచాడు.

మెల్లిగా లేచి తన రూంలోకి పోయి కోటూ, పాంటూ వేసుకుని తిరిగివచ్చాడు. కాని అతని ముఖంలో మాత్రం భయం, దిగులు పోలేదు. డ్రస్సింగు పూర్తయాక 'ఇక వెళతా' నన్నట్లు ఆమెవైపు చూశాడు.

* * *

గాభరాతో ఏవో విషయాలు చూచుకొంటున్న చంద్రశేఖరంతో ఒక నౌకరువచ్చి ఇన్‌స్పెక్టర్ రాకను తెలియజేశాడు.

ఇంకా గాభరా పడిపోయాడు. నుదుట మీది చెమటల్ని తుడుచుకోసాగాడు.

సామాన్య దుస్తులో అతను ప్రవేశించాడు. నల్ల కళ్ళద్దాలు అతని ముఖాన్ని దాస్తున్నాయి. చంద్రశేఖరం అతని నడకను, రూపమును చూసి అదిరిపడ్డాడు. అతని నెక్కడో చూచినట్లు వుంది జ్ఞాపకం రావడం లేదు. అతనివైపే తీక్షణంగా చూడసాగాడు. తను ఎక్కడ చూచినట్లు? ప్చ్?? తన్నైతే ఎక్కడా చూచినట్లు లేదే చెప్మా అని ఆలోచిస్తున్నాడు.

ఇన్‌స్పెక్టర్ తనపేరు, వివరాలన్నీ అడిగాడు. తను చెప్పాడు. తన పేరు చెప్పగానే అతడొక విధంగా మారాడు. తనవైపే

(తరువాయి 26వ పేజీలో)

(18వ పేజీ తరువాయి)

కోసం ఎక్కడబడితే అక్కడ పడిగాపులు గాచేవారు. ఇద్దరు ముగ్గురు శ్రీమంతుల అబ్బాయిలు 'మకరందాస్వాదనకోసం ప్రసూనాల చుట్టూ తిరిగే భ్రమర మూకలా', నన్ను ఆశించి అహర్నిశలూ నా ఇంటి చుట్టూ తిరిగేవారు. ఇల్లా కొన్నాళ్ళు గడచిపొయ్యాయి.

* * *

ఒకరోజు ఉదయం నేను కాలేజికెళ్ళి మధ్యాహ్నం భోజనానికని ఇంటికి వచ్చేసరికి నాన్నగారు రక్తంపోటుతో మంచంమీద ఒరిగి డాక్టరుగారి పరీక్షకు తలొగ్గారు. నా గుండె గుభేలుమంది. నేను తిన్నగా వెళ్ళి నాన్నగారిని పలుకరించబోయాను. 'జైల్లోపడ్డ వ్యక్తిని చూట్టానికి వచ్చే అతని బంధువర్గాన్ని జైలు అధికారులు అటకాయించి, అడ్డగించేట్టు' డాక్టరుగారు నన్ను మా నాన్నగారివద్దకెళ్ళనివ్వలేదు. ఏమంటే మా నాన్నగారికి బాగా విశ్రాంతికావాలని చెప్పారు. కొంతసేపటికి అంతా వెళ్ళిపొయ్యారు. కానీ ఒక యువకుడు మాత్రం అక్కడే ఉండి మా నాన్నకు సపర్యలు చేయటంలో నాతో సహకరించి ఎంతో శ్రమించాడు. అతని పేరు జగన్నాథం. మా కాలేజిలో ఫైనల్ బి. ఏ. చదివే ఆ యువకుడు మా ఇంటికెదురుగా ఉండేవాడు. రోజూ నేను అతణ్ణి చూచేదాన్నికానీ అతను చాలా గొప్పగా ప్రవర్తించేవాడు. నన్ను చూచీ చూడనట్టు వెళ్ళేవాడు. తరచు ఆదివారాల రోజుల్లో మా నాన్నగారితో పిచ్చాపాటి మాటాడి వెళ్ళేవాడు: అతనిమీద మా నాన్నగారికెంతటి సదభిప్రాయముండేదో, నాకు అంతటి గౌరవభావం ఏర్పడిపోయింది. పోతే ఈ సపర్యల సమయంలో మా పరిచయం మధ్యనున్న అడ్డుగోడలు కాస్త విరిగి, మా ఇరువురి మధ్యనున్న స్నేహలత చిగురించింది.

నింగినుండి చుక్కలు ఎప్పుడు ఏ క్షణాన రాలిపోతాయో ఎవరికీ తెలియదు. ఒక చెట్టున పండిన కాయల్లో ఎప్పుడు ఏది రాలిపోతుందో కూడ విదితంకాని విషయం. ఐతే ఆసమయంమాత్రం రావాలి. ఒకనాటి ఉదయవేళ ఇంకా విశాల విశ్వంమీదికి దినకరున లేత కిరణకాంతి ప్రసారం కాకముందే, మా నాన్నగారికి అంతిమ సమయం ఆసన్నమైంది. పక్షులు ఆహారానికని తమ తమ గూళ్ళు వదలి కోలాహలంతో బయలుదేరే సమయంలో 'హేమా' అని ఒక్కమారు గట్టిగా అరచి, అన్ని అనుబంధాలను తెంచుకొని, నన్ను ఈ భూమిమీద ఏకాకిని చేసి తన ప్రాణపక్షిని వదలేశాడు. మా నాన్నగారి అస్తమయం నా హృదయాంతరాళంలో ఒక గాలివానను లేపింది. ఈసమయంలో నన్ను ఓదారుస్తూ జగన్నాథంగారు రోజూ మా ఇంట్లోనే ఎక్కువకాలం గడిపేవారు. దుఃఖాన్ని మరపించి, నన్ను సంతోషపెట్టాలనే తాపత్రయంకొద్దీ వారు నన్ను రోజూ షికారుకు తీసికెళ్ళేవారు. కొద్దిరోజుల్లోనే మా నాన్నగారి విషయం చాలవరకు మరువగలిగాను. జగన్నాథంగారు నామీద చూపే అనురాగానికి ఒక్కోమారు తన్మయత్వం చెందేదాన్ని. వారు వల్లించే మధుర వచనాలు నా హృదయ విపంచిని మీటి అవ్యక్తానుభూతిని కలుగచేసే ప్రణయ గీతికలను వినిపించేవి. గాఢానురాగంతో మా హృదయాలు పెనవేసుకోటానికి ఎంతోకాలం పట్టలేదు. మా ప్రణయం పరాకాష్ఠ నందుకోటంలో ఒక రోజున అతని చేతుల్లో నా కన్యాత్వాన్ని కోల్పోయాను. (సశేషం)

---

(14వ పేజీ తరువాయి)

చూడడం మొదలుపెట్టాడు, తననింకా గుర్తుపట్టలేదు.

'ఒరేయి! చంద్రశేఖరం! ఇంకా గుర్తుపట్టలేదుటరా! నన్ను' అని తన కళ్ళద్దాలు తీశాడు.

చంద్రశేఖరం తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు. ఆశ్చర్యపోయాడు. ఎవరో కాదు!! తన చిన్ననాటి ప్రియమైన స్నేహితుడు!!! రమణ!!!

'ఒరేయ్ నీవా! కొంప ముంచేశావురా!!' అని ఆనందంగా ఇద్దరూ బిగ్గరగా కౌగిలించుకున్నారు.

మునుపటి భయం, దిగులు అన్నీ పోయాయ్ త్రుటిలో చంద్రశేఖరానికి.

ఇలా జరుగుతుందని చంద్రశేఖరం కలలో కూడ అనుకోలేదు!!!

Edited and Published by A. N. Raghavachar, No, 32, Krishnappa Naick Tank St., Madras-1
Printed by V, Kuppuswamy Chetty, Bharathamatha Press, No, 39, Anderson St., Madras-1